# సింధు చరిత్రలో సిందూరరేఖ

శ్రీ "రంగారావ్"

బంగారు సీమంతాన కుంకుమ రాసుకున్నది పశ్చిమకన్య. మబ్బుల ముంగురులను గాలికెరటాలతో సర్దుకుంది. మహమ్మద్ బిన్ కాసిము నమాజ్ నుండి లేచి నిల్చున్నాడు. అరనిముషం కనుమోడ్చి అల్లాకు మళ్ళీ తన కృతజ్ఞతను తెలుపుకున్నాడు. మోకాలి కిందికని పరచిన బట్టను వంగి తీసుకున్నాడు. తూర్పు వైపు తిరిగాడు.

రావాడ్ కోట బురుజుమీద హరితకేతనంపు నడుమ నెలవంక నాట్యంచేస్తూంది. కాలుగజాల క్రింద అచోట రెపరెపలాడిన సూర్యధ్వజం అదృశ్యమయి హిందూదేశ చరిత్రలో మాసిన పుటగా మారింది.

మహమ్మద్ కాసిము తనచేతుల వంక చూచుకున్నాడు. ఎన్ని గాయాలు! ఎన్ని హత్యలు! మొక్కనంటి పూవును త్రుంచి నంత సునాయాసంగా తలలు తీసుకలిన కాసిము—దేహం ఒక్క క్షణకాలం వణకిపోయింది. ధైర్యమే మూపురై తన్నదిరిందగా, ఆ ధైర్యవాహినిలో చిలిక తుంపరలల కదలమయింది. 'నీరూం' కోట సాధించిన తర్వాత చిన్నచిన్న నావలతో ఉత్తుంగతరంగ సముపేతమయిన సింధునదిని దాటడమూ, రణరంగంమీద రావాడ్ రాజు దహిరుడి నాయకత్వాన ధీకొన్న రాజపుత్రులను ఓడించడమూ ఒక ఎత్తయితే—రావాడ్ కోటను ముట్టడించి, బురుజుమీద ఖలీఫావలీద్ జెండా ఎగురవేయటం మరొక ఎత్తు అయింది. అయినా ఈ రాజపుత్రులకు ఎంతపట్టుదల!! ఇంత రక్తంలోనూ స్నానం చేసి బురుజుమీద ఇస్లాము పతాక ఎగురవేసినా పరిపూర్ణత్వం విజయలక్ష్మిని పరిహసించింది. దహిరుడి అంతిపుర కాంతలు అగ్నిలో దూకారు.

'ఇబ్రహీంఖాన్!" అని హఠాత్తుగా పిలిచాడు మహమ్మద్ కాసిం.

పరుగెత్తుకుంటూ వచ్చాడు ఇబ్రహీంఖాన్. నడుమునుండి దేహాన్ని వంచి సలాముచేసి నాల్గడుగుల దూరాన నిల్చున్నాడు.

"దహిరుడి కుమార్తెలిద్దరూ దొరికారా?"

"లేదు హుజూర్! మన సైనికులు ఒళ్ళంతా కళ్ళుచేసుకుని వెతుకుతున్నారు. పొద్దుపొడిచేలోగా వాళ్ళిద్దరూ మీముందు నిల్చోగలరు హుజూర్..."

"మాటలు కాదు ఇబ్రహీం, పని కావాలి!" అంటూ కోట వైపు నడిచాడు కాసిము. ఇబ్రహీంఖాన్ నవ్వుకున్నాడు.

'ఏమిటి భయ్యా, ఆ నవ్వు?" అంటూ ఎదురయ్యాడు కోట దళనాయకుడు సలీము.

"ఇంకేముంది సలీం! మామూలే! మదిరా - మగువ—"

"ఏమిటి కథ?"

"చనిపోయిన రాజుగారి కూతుళ్ళమీద కాసింగారి కన్ను పడింది."

"సహజమే కద!"

"అది కాదు సలీం! కాకలు తీరిన నాయకులోడిన రంగం మీద ఈ కుర్రవాడు జయించడమే అపూర్వం. అలాంటప్పుడు—సామ్రాజ్యం సుస్థిరం కాకముందే, శత్రుశేషం సమూలంగా నాశనం కాకముందే కోట బయట రాబందుల చప్పుడు మాయకముందే, దహిరుడి రాణి దూకిన మంటలు ఆరకముందే — మన నాయకుడిలా దగినవాడీలాంగా కోటల కౌగిలో పడితే, ఇంకా సైన్యం ఏం కావాలి? క్రమశిక్షణ, శాంతి భద్రత ఏమయిపోవాలి? ఆలోచించు..."

"నీవంతా మరీ ముసలివాడనోయ్ ఇబ్రహీం! లేకపోతే ఇంతగా శ్రమిం . యుద్ధం జయించిన తర్వాత కుర్రాళ్ళకు కొంతయినా ఉపహారం లేకపోతే ఉత్సాహం చచ్చిపోదూ? దండశాసనుడు కాసిమున్నంతకాలం శాంతి భద్రతలు గుండెమీద చేతులు వేసుకు కండ్లు మూసుకోవచ్చు.. ...కదనరంగం మీదయినా, కామిని అధరం వెనకయినా - ఎటూ వుండి, కౌదనకపోవడం యోధుల లక్షణమని, కాసిము ఇంకా పైలాపచ్చీసుని దాటలేదని లెక్క వేసుకో ఇబ్రహీం!"

"కాఫరు కన్నియ కాటుకరేఖ విన్నా పలకరించినట్లుందే సలీం..."

"నిజంగా ఈ హిందూ కన్యలను చూస్తుంటే దేహం గరగలా పొంగి మొగ్గపూలా విరుసుకుంటుంది సుమా!" అని సలీం కండ్లు మూసుకుంటే ఇబ్రహీంఖాన్ పెద్దగా నవ్వాడు; సలీము వీపుని చరిచాడు.

వారిద్దరి నవ్వుకూ రావాడ్ కోట కండ్లు చెమర్చాయి.

* * * *

"మట్టినీ, రాయిని కైవసం చేసుకున్నావని కైపులోకి పోకు కాసిమ్! మేము మనుష్యులం; అందులోనూ అగ్నివంశజులం. మాలో ప్రవహిస్తున్నది నీరు కాదు; రాజపుత్రుల రక్తం. యుద్ధ భూమి మీద జయం మాది కాకపోవచ్చు, కాని మా వ్యక్తిత్వానికి, మా జాత్యభిమానానికీ నాశనం వుండబోదు. సెల్యూకసుల నుండి మా సిరి సంపదల మీద కోరివి చేతులు చాచిన దోపిడిదారుడు ఒక్కరు కాదు, ఇద్దరు కాదు. ఇలాటి దండయాత్రలూ, గంగాయాత్రలూ మా చరిత్ర నిండా కన్నాము, దండిగా విన్నాము. అయినప్పటికి మా లక్ష్మి అచంచలం, మా జాతీయత గంగాజీవని నీలాటి రాహువుల ఆయువు అల్పమాత్రమే, మా సూర్యచంద్రులు కలకాలం అతితులు...మా నాన్నను చంపావు. మా అమ్మను అగ్నిలో

దూకింగారు. మావారిని నాశనం చేశారు. మా ఇల్లంతా కిదిగా చేసుకున్నారు. ఇక మిగిలింది మేము. మహావీరుడయిన ముగధీరుడి ఎదుట ముడిచికట్టిన హస్తాలతో నిల్చున్నాము—ముకుదం! నీ చేతిలోని ఆ కరవాలాన్నిలా పారవేస్తే....."

హుంకరించి దూకబోయిన ఇబ్రహీంని చిరునవ్వుతో వారించి ఇటు తిరిగి అడిగాడు కాసిము—"...పారవేస్తే ఏం చేస్తావు చందన్ దేవి?"

"నీ గుండె నెత్తుటితో మా తలిదండ్రులకు తర్పణ చేస్తాను. తర్వాత వాళ్ళను చేరుకుంటాను. మధు కలశాన్ని అందించే బలహీనలకు బానిసలకు మొగలయిన మీకు రాజపుత్ర కాంతలంటే జీవచ్ఛవాలు కారనీ, రాజుతున్న నిప్పురవ్వలన్నీ క్రొత్త పాఠం నేర్పుతాను..."

"చందన్ దేవి...అందం ఆకారంగా, ఆనందం ఊపిరిగా వున్న నీలో ఈ ఆవేశాన్ని చూస్తుంటే..."

"...చూస్తుంటే—?" అని మొదటిసారిగా పెదవి కదిల్చింది రాగిణీదేవి.

"మా చెల్లెలు ఫాతిమా గుర్తుకు వస్తున్నది..." అన్నాడు కాసిము నెమ్మదిగా.

"ఛీ! దుర్మార్గుడా! సగం నిముషం తర్వాత కయ్యము చేరే పానిదానిని కూడా పోనీరీ అనగల్గిన జంతువులు మీరు!"

"నోర్ముయ్!" అని గర్జించాడు ఇబ్రహీంఖాన్. మహాయుద్ బిన్ కాసిము పలికాడు. అతడి కళ్ళలోని లాలన చూసి ఇబ్రహీము రసికత్వం మౌనం గవ్వుకుంది.

"చందన్ దేవీ! రాగిణీదేవీ! మీ ఇద్దరికీ రానున్న భాగ్యాన్ని ఊహించారా?"

"బురకాలు తొడిగి మొగలవీధి వారమై, నీ ఇంటిలో సికంటి కింపుగా, మధుపాన మధురగానాల మధ్య గడిపే జీవితం విశాటికి మాపాలిటి భాగ్యం కాజాలదు కాసిం! ఈ మాట మరవకు!" అంది చందన.

"నీ ప్రేమ లాలన లాలకించి, నీ హస్తస్పర్శకు పులకించేవి మా శవాలని తెలుసుకో!" అంది రాగిణి.

"మీ ఇద్దరి వివేకం ప్రశంసనీయమయినా ఈ విషయంలో మీరు పొరబడ్డారు. ఈ దేశమంతా మావారిదిగా చేసి, ఇక్కడి పౌరులందరిని ఏకం చేసి, వారందరికీ ఒక్క దేవుడి నేర్పరచాలన్నది నా జీవితాశయం. ఆ ప్రయత్నంలో ఆపదానికి ఆనందానికి చోటు లేదు. నా శవంకూడా మిమ్మల్ని స్పర్శించదు. మీ భవిష్యజ్జీవితం మరొక తీరున వుండగలదు."

అక్కా చెల్లెళ్ళిద్దరూ ఆశ్చర్యంతో చూశారు. ఇబ్రహీం మొహం మీది ప్రశ్నను చూసి నవ్వాడు కాసిము.

జవాబు చెప్పసాగాడు.

*　　*　　*

అటూ ఇటూ అశ్వికదళం అనరాగా సాగిపోతూంది పల్లకి.

"అక్కయ్యా!" అంది చందనదేవి. రాగిణి చెల్లెలివైపు చూసింది.

"ఆ ఖలీఫా ఎలా వుంటాడో..."

"ఏమో...?"

"కొండదాటి ఎరగని మనం జన్మభూమిని దాటుతున్నామంటే ఏమిటోగా వుందక్కయ్యా!"

"నాన్నగారు వీరస్వర్గం అలంకరించిన తక్షణమే ఆలయంలో వుండకపోతే అమ్మవాళ్ళతో 'జౌహార్' చేసి వుండే వాళ్ళం. అయినా..."

"ఆ అదృష్టం లేదు మనకు...అక్కయ్యా...ఈ వుంగరాన్ని మింగి—"

"తొందరపడకు చందనా, తొందరపడకు! అమ్మను, నాన్ననూ మనలను దూరం చేసిన మహావీరుడికి జవాబు చెప్పొద్దా చందనా?"

"అంతేకాక...మన దేవుళ్ళ నవమానం చేసి మన ఆలయాలను కూల్చి—తన దేవుడిని, తన మతాన్ని, ప్రసాదిస్తాడట ద్రోహి!"

"చందనా! మన మతం ఎంత గొప్పదయినా మన ధర్మం ఎంత ఆదర్శవంతమయినా, మనవారు ఎంత వీరులయినా — లౌకికంగా ఘోరపరాజయాలు మనవవుతున్నాయి. అనైకమత్యమూ, అనవసరపు ఆవేశమూ మనవారి పాలిట శని వతలయి మన చరిత్రను అపశ్రుతులతో నింపి, మన భవితవ్యాన్ని అపసవ్యం చేస్తున్నాయి. చనిపోయిన మన అమ్మ, ఆమెతోటి వారూ, ఒక్కొక్క తురక చొప్పున చంపి, పోయివుంటే ఎంత బాగుండేదో ఆలోచించు చందనా!"

"వందల వేల ప్రజల ప్రాణాలుతీసి, అబలలపై అత్యాచారాలు జరిపిన ఆ కసాయిమూక, ఆ అవినీతిపరుడు, మనలను తన ఎదుట నిల్చోబెట్టి బుద్ధిమంతుడిలా నీతులు మాట్లాడుతుంటే నిప్పుల వర్షంలో తడిసినట్లయింది..."

"నీ కన్న పెద్దదాని అవమానభారం నీ వెరుగవా చందనా? పరువంపు మనసులు పరాయిచేతుల జిక్కి మరో దేశానికి వెళ్ళిపోవడం కన్న ప్రాణాలు కోల్పోవడం వాంఛనీయమే— కాని ఆత్మహత్య - పాపమే కాదు, అజ్ఞాన శిఖరం కూడా. ముప్పులు ముట్టడించినప్పుడు మూగలమై మన ప్రాణాన్ని మనమే చులకన చేస్తే వైరుల కంటె బలహీనుల మవడంలేదా? తద్వారా వారి దురంతాలకు రాచబాటలు వేయడంలేదా?... అందుచేత — చందనా! నెమ్మదిగా ఆలోచిద్దాం. దేహంకన్న దేశం ముందుంచుకుని పనిచేద్దాం మన మగవారు వీడినచోట విజయధ్వజం విప్పుదాం. చతుర్విధోపాయాలలో మూడో దానిమీద మేడ కడదాం. యాదవ కులంలోకి ముసలం విసురుదాం!" అంది రాగిణీదేవి—పల్లకీపరదాల గుండా అవలోకిస్తూ. అక్క కళ్ళల్లోని వింతవెలుగులను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించింది చందన.

"చేతజిక్కిన రాచిలుకల కదంటాడే కాసిము! తెలివితక్కువనుకూడా రాజభక్తి అంటారు కాబోలు—" అని నవ్వుకున్నాడు అశ్వికాధిపతి అల్లాబక్ష్.

ఎదుట నిల్చిన వసంతాన్ని కాదని, గిరుక్కున తిరిగి శిబిరానికి పయనమయిన జగజ్జెట్టి చిత్తము తెలియక మీసాలు పీక్కున్నాడు ఇబ్రహీంఖాన్.

అశ్వతరంగాలమధ్య పల్లకీ పడవ పశ్చిమంగా సాగిపోయింది.

* * *

కిటికీగుండా ఎత్తుగా, గుండ్రంగా స్తంభాలూ గోళాలూ కనిపిస్తున్నాయి.

రాగిణి వెనక్కు తిరిగింది. కిటికీకి ఎట్టఎదుటనున్న అద్దంలో పెద్ద మసీదుబింబం తొంగిచూచింది. రాగిణి అద్దందాక నడిచింది. పాదరతులను పరిశీలించింది.

ఎత్తుగా, విశాలాలుగావున్న అద్దంలో—మెత్తటి మేఘశకలమై తెల్లటి సాగరతరంగమై ప్రతిఫలించింది. పక్షియను తివాసీ; ఆ తెలుపుమీద, హృదయంలా చీలిన రాగిణి వేణి నల్లగా మెరిసింది. ఆసామ్యాన్ని, దాని తారతమ్యాన్ని పోల్చిచూడసాగింది మూలగా కూర్చున్న చందన.

రాగిణి చప్పట్లుకొట్టింది; దాసీది వచ్చింది.

"ఆకిటికీని మూసేయి."

మసీదు కనపడడం మానేసింది.

చిన్న గిన్నెలు రెంటిని, ఒక వెండికలశాన్ని పాలరాతి పలక మీదవుంచి వెళ్ళింది దాసి. తొంగిచూసింది రాగిణి. కలశంలో రావాడ్ పీగుల రుధిరం పలకరించింది. మయూరాసనంమీది గాయం నమచూపింది "ఈ పైజామా, కుర్తా నాకెంత అందంగా వున్నాయో తెలుసా?" అని నవ్వ ప్రయత్నించింది రాగిణి.

"వీటినింకా ఎంత కాలం ధరించాలో?"

రాగిణి పలకలేదు; నవ్వింది.

"కుంకుమ కల్పమన్పించడంలేదూ ఈ తురకకొంపలో?"

"చెల్లెలా! హిమాలయాల ప్రక్కన నగమెంత? హిందూమతం ఎదుట మతభాగమెంత? ఆలోచించు. దాశరథిపతి దర్శనార్థం దశకంఠుడు రాగానే అతనికి తొలగుతుంది బుద్ధ్యకోపంకాకే శృంగభంగం మొదలవుతుంది. హృదయానికి కళ్ళెంవేసి, మెదడుకు గొళ్ళెంతీసి—వేడుక చూడు!"

"శిఖరం చివరకూచుని పరవాగా సముద్రంలోకి కాళ్ళాడించగల స్థితప్రజ్ఞత్వం నాకు కాదక్కయ్యా!"

"చందనా!" అని చెల్లెలిని అక్కున చేర్చుకుంది రాగిణి

చందన రుద్ధకంఠంతో పలికింది "కన్నవాడినీ కట్టుకున్నవాడిని అన్నతమ్ములనూ తక్క మరొక్కరిని చూడరాని మనం ఇలా వుండడం జాతిమాన్యానికి విరుద్ధంకాదా అక్కయ్యా? అభిమానం ఆయువుపట్టయిన సంప్రదాయానికి మన నీచప్రవర్తన కళంకం లేదా?"

"చందనా! నువ్వన్నది నిజమే. కానీ—సుస్థిరమయిన పరిస్థితులవేళ మన జీవితాలను నిర్ణయించి శాసించగల సున్నితంపు సూత్రాలొకటి రెండింటిని ఆపత్సమయాన మీరవడడం దోషం కాదని నామతం. దేహాలెక్కడవున్నా మన మనసు లెక్కడో వున్నాయిగదా......తలలమీద నిలిపి కొలిచే మన వేల్పులను పాషాణాలు చేసుకున్న పాపాత్ములకు ఒకపాఠమయినా నేర్ప వద్దా?......"

—దాసీది రొప్పుతూవచ్చింది; వెళ్ళింది.

హెగ్గడికత్తెల ఉగ్గడింపులు ఉదాత్తంగా లేగా, తర్వాత—పర్షియా సామ్రాజ్యాధిపతి ఖలీఫా వలీగారు—తన నమ్మకస్తులు కొందరు పంపిన నజరానాల వయ్యారాల నేత్రపర్వంగా తిలకించడానికి విజయంచేశారు.

"రాచకార్యాల తొందరలో సౌందర్యారాధనకు జాప్యమయింది. ఇందుకవన లంగుకు మన్నిస్తారు కదూ?" అన్నారు ఖలీఫా గడ్డం నివురుకుంటూ.

మోటు వేళ్లు మీటిన తీగలా కంపించిన చెల్లెలిని—గువ్వలా పొదివిపట్టుకుంది రాగిణి

"నా మందిరాలలో అత్యుత్తమమయిన హవామహల్ మీ విడిగా చేశాను. అన్ని సౌఖ్యాలూ అమరినాయా మీకు?"

"కొదవ లేవి మా కందుతున్నాయి."

"ఓహోహో!...క్షణమాత్రం వీనుల విందొనరించినది రాగిణీదేవి కదూ?"

"చిత్తం" అన్న కంఠం ఖలీఫా పాలిటి చిత్తమయింది.

"ఇలాటి సంగీతగాత్రులనూ, కుసుమకోమలులనూ సృష్టించ గలిగిన భరతఖండం ఎంత ఐశ్వర్యవంతమో కదా!"

"పురుషోత్తముడినీ, చంద్రగుప్తుడినీ కన్నదీ మా దేశమేనని మర లేదు కాబోలు!"

ఖలీఫా కనుబొమలు లెగిరాయి. రాచరికపు క్రోధకటి అతడి అధరాలను కంచంచేసుకుంది. "ఓహో! చందన్ దేవి అందానికి ఆగ్రహం దిద్దిన మెరుగులు ఎంత రమణీయంగా వున్నాయి?" అని రసికలోలత్వంతో, రాజరీతితో మెరిసిన ఖలీఫా కిరీటపు కెంపులు అతడి అంగరఖామీది రత్నాలతో సరాగాలాడాయి. ఆ రత్నాల వెనక ప్రాణనాథునీ, కెంపు వెనక కొంప ముంపునూ గణిస్తూంది చందన

"జహాఁపనాహ్!"

"రాగిణీదేవి!"

"మేము మా దేశంవదిలి ఇన్నివేల మైళ్ళుదాటి మీ నాట ప్రవేశించాము; మీ కోట నివసిస్తున్నాము"

"ధన్యుడిని దేవి! నా సర్వస్వమూ చేతులుకట్టుకుని మీ పాదాలచెంత నిలుస్తున్నాయి"

"సువిశాల సామ్రాజ్యానికి ఏకచ్ఛత్రాధిపతులు కదూ—మీరు?"

"మీ ఇద్దరి హృదయ సామ్రాజ్యం నాదవని నమ్మలేకున్నాను రాగిణీ!"

"సకల జననేతలూ, సర్వస్వతంత్రులూ కదూ - మీరూ?"

"చక్కనికత్తెల సన్నిధానంలో స్వాతంత్ర్యం చెల్లదు సుందరీ!"

"సంస్కృతిలో మొట్టమొదట మీకు నేర్పించడం రివాజు కదు జహాఁపనాహ్?"

"శబ్దాలందుతున్నాయి కానీ, అర్థాలు చెదిరిపోతున్నాయి రాగిణీ!"

"మరొక్కసారి పాదంతొక్కిన పుష్పాన్ని ఆఘ్రాణించడం మీకు అలవాటేనా, జహాపనా?"

"ఏమిటి రాగిణీ ఈ మాటలు?"

"ఎంగిలిపాత్రకు నాలుక జాచడం ఉత్తమ పురుషలక్షణం కాజాలదు కదూ?"

"ఏమిటీ?" అన్న ఖలీఫా కళ్ళలోని సింధూరకాంతులు రాగిణి హృదయానికి తొలకరి జల్లులయ్యాయి.

అక్కయ్య దిష్టి విశ్వాసానికి ఉలిక్కిపడింది చంపకదళి.

* * *

"ఇబ్రహీంఖాన్!" కాసిం కేక దిగంతాలను తాకింది.

బాణంలా వాలాడు ఇబ్రహీం.

"ఇది చదువు"

చదివాడు ఇబ్రహీంఖాన్ తలెత్తి చూసి అరిచాడు — "కాదు. కాదు. ఇది నిజం కాదు!"

నిర్వికారంగా నిల్చున్న మహమ్మద్‌ని చూసి నిర్విణ్ణుడయ్యాడు. కాలికింద నేల కదిలిపోతుంటే [illegible] కమ్మలోని ఆఖరి వాక్యం మళ్ళీ చదివాడు — 'నీతికీ, రాజనీతికీ అతీతమయిన అహంకారంతో ఆఘ్రాతపుష్పాలను మాలికకు పంపడం మహా నేరం; క్షంతవ్యం కాని అత్యాచారం. అందుకు మరణమే శిక్ష.'— శూన్య దృష్టితో చూశాడు ఇబ్రహీం.

"ఎద్దుచర్మం సిద్ధంగా వుందా ఇబ్రహీం?"

"హుజూర్! హుజూర్!"

"నిందితుడు నా బిడ్డ కనర్హుడు!"

"ఆ మోసానికి తల......"

"ష్! ప్రస్తుతపు పని చాలా వుంది ఇబ్రహీం! ఇదిగో నా కరవాలం; ఇదిగో రాజముద్ర. వీటిని గ్రహించు. నేటినుండి ఈ నాటి మన సేనకు అధిపతివి నువ్వు..."

"హుజూర్!...ఇంత అసత్యం! ఇంతటి అన్యాయం!"

"రాజు శాసిస్తే దేవుడికి శిరసావహించడం సైనికధర్మం ఇబ్రహీం!"

"నా చేతులారా నిన్ను బంధించలేను హుజూర్!

"నువ్వు పురుషుడివి; ఆపైన సైనికుడివి — ఇబ్రహీం! నాయకుడిగా నా ఆఖరిశాసనం పాలించు; నువ్వు నాయకత్వం గ్రహించు. నా నవుడిగా నా ఆఖరి కోరిక ఆలకించు ఎద్దుచర్మంలో కుట్టి నన్ను మాతృభూమికి పంపించు

* * *

"పరమ నీచుడు కాసిం శవాన్ని కళ్ళార చూసేగాని దరికి రానివ్వనన్నది — రాగిణి. అంటోన్నది ఆమె [illegible]. చల్లని వెన్నెలకలశం రాగిణిలో నా కలలు స్నానమాడాలి; ఉదయిస్తున్న విరజాజిపువ్వు చందనలో నా ఊహలు ఉయ్యాలలు కావాలి...ముంగిలం నిండినా, ఎద్దు చర్మం ఎండినా ఆ పాపి ఆయువు అస్తమించలేదు...ఆ వార్త తెచ్చిన రెక్కలతో. విహంగముపై హవామహల్లో వాలి ఆనందంలో తేలి, అంతంలో వాలిపోగల సుముహూర్తం ఎన్నడో కదా?...ఆ అదృష్టం ఇవాళ రాత్రి నాదయితే..."

—ఆఖరుసారిగా గోతిలోకి మట్టిని తోసి ఉస్సూరంటూ కూలబడ్డారు చీకటి మనుష్యులిద్దరు.

"జహాపనాహ్!"

"కళ్ళు తెరిచాడు ఖలీఫా."

"సింధురాష్ట్రంనుండి ఇబ్రహీంఖాన్ కమ్మ పంపాడు!"

"వెన్నెల వేళ కమ్మలు కమ్మటివి కావు వజీర్!"

"ఇబ్రహీం ఖాన్ పంపిన సైనికుడు దారిలో చనిపోవడంచేత— దీనిరాక ఇప్పటికే ఆలస్యమయింది జహాపనాహ్! చాల అవసరమయిన వార్తను తెచ్చింది ఇది!"

"ప్రధానాంశం పఠించండి, వింటాం!"

'—అకుంఠిత విశ్వాసంతో మిమ్మకొలిచి మీ ఆధిపత్యాన్ని అత్యంతశౌర్య సాహసాలతో విస్తరించి, అసమానులయిన రాజపుత్రులను అవలీలగా జయించి, తన భక్తి సూచకంగా మీకు ఇద్దరు కన్నెల పంపిన పాతికేళ్ళ మహావీరుడు, రాజభక్తుడు, మహమ్మద్ బిన్ కాసిము తమ ఆగ్రహానికి పాత్రుడయినవార్త తమ భృత్యులయిన మాకు ఆశ్చర్యాన్ని, బాధను, కలిగించింది. అప్పటికే అచంచలుడై తమ ఆజ్ఞను నిర్వహించి బందీగా బాగ్దాదుకు మరలిన విశ్వాసపాత్రుడు రాజభక్తుడు కాసిము!—ఆ దురదృష్టవంతుడు తమ కినుకకు పాత్రుడయిన కారణం అశ్వదళాధిపతి అల్లాక్ ద్వారా ఇప్పుడే తెలిసింది. ఆ రసపుత్రకన్నెల పల్లకిమోసిన సేవకులు చెప్పిన వివరాలివి......'

హంసతూలికలు కంటకాలు కాగా ఉలిక్కిపడ్డాడు ఖలీఫా.

వజీరుగారు వుత్తరాన్ని మడిచేసరికి ఖలీఫా స్థానం ఖాళీగా వుంది.

కోటబురుజులో నాలుగు ఘంటలు కొట్టారు. ఆ శబ్దానికి భయపడి హవామహల్లో గుడ్లగూబ కలవరించింది

వెన్నెలకలశం పగిలి—రాలిన విరజాజిని కప్పింది.

తడిసి వేడిగావున్న కత్తిని ముద్దు పెట్టుకున్నాడు ఖలీఫా.

పతాకంమీద చంద్రుడు పాలిపోతే, ఆకాశం ఎర్రగా కోప్పడింది.